# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 300 | హైదరాబాద్ | గురువారం | 23- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


## అర్హులందరికీ రేషన్ కార్డు..
# ఇందిరమ్మ ఇల్లు

- దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం
- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు
- కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ




**కరీంనగర్,ప్రజాక్షేత్రం:**

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలంద రికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయ పడొ ద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి మిగతా 2లో..

## దావోస్‌లో ఒకే వేదికపై
# ముగ్గురు సిఎంలు

- చంద్రబాబు, రేవంత్, ఫడ్ణవీస్‌ల కలయిక




**దావోస్,ప్రజాక్షేత్రం:**

దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో మిగతా 2లో...

## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు



- ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**


ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక మిగతా 2లో...

# ఆకాశంలో అద్భుతం

### ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది. సౌర వ్యవస్థ లోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శు క్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చి న శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరిక రాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మిగతా 2లో...




## గ్రామసభల్లో ఆందోళనలు
# బిఆర్ఎస్ కుట్రలు



- ప్రజలంతా ఆనందంగా దరఖాస్తు చేస్తున్నారు
- పదేళ్ల తరవాత రేషన్ కార్డులపై ప్రజల్లో ఆనందం
- మంత్రి సీతక్క వెల్లడి

2 లో

## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

- తన ఒక్కడి ఇంటిపైనే జరగడంలేదన్న దిల్‌రాజు

2 లో



## మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

- యాదాద్రిగిరి ప్రదక్షిణలో పాల్గొన్న కవిత

2 లో



# రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్

2 లో




## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

- సోయిలేని కాంగ్రెస్ పాలన
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

2 లో



# రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

**దావోస్,ప్రజాక్షేత్రం:**

రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయా లను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం.ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగు తాయి. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం.

అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

నగరంలోని పలువురు సినీ ప్రముఖుల ఇళ్లపై జరుగుతున్న ఆదాయ పన్నుశాఖ దాడులపై నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడం లేదని అన్నారు. ఇండస్ట్రీ మొత్తం మీద ఐటీ సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాకు అభివాదం చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు. రెండో రోజు కూడా సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దిల్ రాజు నివాసాలు, కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. నిర్మాణ సంస్థల ఆదాయం, పన్ను చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఐటీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 55 బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. సంక్రాంతికి భారీ బడ్జెట్‌తో సినిమాలు తెరకెక్కించిన నేపథ్యంలో దిల్ రాజు నివాసంలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాల నిర్మాణానికి భారీగా వెచ్చించినట్లు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల కలెక్షన్ల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకొంది.

## మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

**యాదాద్రి,ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసిని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేధావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని..ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట అని కవిత అన్నారు. కేసీఆర్ రూ.1200 కోట్లను పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదాద్రి అభివృద్ధి జరగాలన్నారు. లక్ష్మీనరసింహ స్వామి పుష్కరిణిని విరజానది పుష్కరిణిగా భావిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని కోరారు. మెట్ల ద్వారా స్వామివారి దర్శనం చేసుకుంటే గిరి ప్రదక్షిణం పూర్తవుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

## దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

మెదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ లో మూడో రోజు పర్యటిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. అలాగే యునీలీవర్, డీపీ వరల్డ్ గ్రూపు, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులు, బిల్ గేట్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధితోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. తర్వాత దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్, గ్రీన్ హైడ్రోజన్ ? పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు చంద్రబాబు హాజరవుతారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించనున్నారు.

## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

మెదటిపేజీ తరువాయి

పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

## ఆకాశంలో అద్భుతం

మెదటిపేజీ తరువాయి

మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు. ఈ ఖగోళ దృశ్యం మంగళవారం రాత్రి ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం అయిన 45 నిమిషాల తర్వాత ఈ అద్భుతం కనిపించింది. ఈ కలయిక దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది.

కొన్ని వారాల పాటు ఈ అరుదైన గ్రహాల అమరిక కనిపిం చనుంది. రోజూ చీకటి పడిన తర్వాత నైరుతి దిక్కున శుక్రుడు, శని గ్రహాలను రెండు గంటల పాటు చూడొచ్చని, బృహస్పతి ప్రకాశవంతంగా ప్రకాశిస్తుంది, తూర్పున అంగారక గ్రహం కనిపిస్తుందని నాసా తెలిపింది. భారత్‌లో ప్రతి నగరం నుంచి ఈ గ్రహాల కవాతును చూసే అవకాశం ఉంటుంది. ఇలాంటి దృశ్యం ఫిబ్రవరి 28వ తేదీన మరోసారి సాక్షాత్కారం కానుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆకాశంలో ఆరు నుంచి ఏడు గ్రహాలు ఒకే వరుసలో రావడం చాలా అరుదుగా జరిగే సంఘటన.

## అర్హులందరికీ రేషన్ కార్డు..ఇందిరమ్మ ఇల్లు

మెదటిపేజీ తరువాయి

గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు.నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ.12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు పడే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది మా ప్రభుత్వ పాలసీ అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చిందని దుయ్యబట్టారు. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. నారాయణపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నేపథ్యంలో రకరకాలుగా కొందరు మాట్లాడుతున్నారు.. ఈ సందర్భంగా జాబితాలో మీ పేర్లు లేవని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు.. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండని సూచించారు.

ఎవ్వరు ఆందోళన చెందవద్దని.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఈ సారి లిస్టులో పేర్లు రాని వారు మళ్లీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని మరోసారి బలంగా చెప్పారు.

## గ్రామసభల్లో ఆందోళనలు బిఆర్ఎస్ కుట్రలు

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**


గ్రామసభల్లో ఆందోళనలు కేవలం బిఆర్ఎస్ కుట్రలతో జరిగిన వేనని మంత్రి సీతక్క అన్నారు. అంతటా ప్రశాంతంగా సాగుతున్నాయని, ప్రజలు దరఖాస్తులు అందచేస్తున్నారని అన్నారు. కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ప్రారంభ మయ్యాయి. అయితే గ్రామసభల్లో లబ్దిదారులు ఆందోళనకు దిగారంటూ వస్తున్న వార్తలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్ లో మంత్రి మాట్లాడుతూ.. మంగళవారం మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని.. కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారన్నారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగింది.. అది కూడా టీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందన్నారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని.. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్దిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధిలో రోడ్లది ప్రధాన పాత్ర

- తారు రోడ్డు నిర్మించాలని తాండవాసులు మరియు గ్రామస్తుల వెల్లడి

**బషీరాబాద్ జనవరి 22(ప్రజాక్షేత్రం)**

గ్రామాల అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయి.అందులో ప్రధానమైంది రోడ్ సౌకర్యం, రోడ్డు



బాగుంటే గ్రామంలోని ప్రజలు, గ్రామం అభివృద్ధి పతంలో దూసుకుపోతుంది. వివరాలు..
బషీరాబాద్ మండల పరిధిలోని దామర్చేడ్,నంద్యా నాయక్ తండాల మీదుగా ఎక్మై వెళ్లే రోడ్డు, రోడ్డుపైన తారు రోడ్డు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు. నిత్యం ఈ రోడ్ మార్గన వందల మంది ప్రయాణిస్తుంటా రు. వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడు తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఈ రోడ్డు వెంబడి తార రోడ్డు నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## వాహనాల నెంబర్ ప్లేట్లు టాంపరింగ్ చేస్తే కఠిన చర్యలు



**చేవెళ్ల,జనవరి 22 (ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండలకేంద్రంలో బుధవారం వాహనాల తనిఖీలలో భాగంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్లు లేకుండా,సగం విరిగిపోయిన నంబర్ ప్లేట్లతో అక్షరాలను టాంపరింగ్ చేసి వాహనాలు నడుపుతున్న 25 ద్విచక్ర వాహనాదా రులకు చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ లు చలానాలు విధించారు. పట్టుబడ్డ వాహనాలకు ట్రాఫిక్ చలాన్లు విధించడంతో పాటు, నెంబర్ ప్లేట్ సరిగాలేని వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లు వేయించి, ఇక మీదట ఎవరైనా నెంబర్ ప్లేట్లు టాంపరింగ్ చేసి గాని నెంబర్ ప్లేట్లు లేకుండా గాని వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులను హెచ్చరించారు.

## ప్రజా పాలన గ్రామసభను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**




**నిజామాబాద్, జనవరి 22(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల పరిధిలోని దేగాం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఆలూర్ మండల తహసిల్దార్ రమేష్ మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు జాబితా,రేషన్ కార్డుల జాబితా,గ్రామ సభలలో ప్రజల సమక్షంలో చదవడం వినిపించడం జరిగింది అట్టి జాబితాను ఆమోదం పొందనైనది అని ఇంకా ఎవరికైనా లిస్టులో పేరు రాకుంటే మళ్లీ దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని పేదలకు ఈ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్,ఏవో రాంబాబు సొసైటీ వాయిస్ చైర్మన్ రాజేశ్వర్,డైరెక్టర్లు ప్రమోద్ సూర్య రాజేశ్వర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు హాజరయ్యారు.


## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి




**రాజేంద్రనగర్,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, 23 వ వార్డ్ మధురనగర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన,"ప్రజా పాలన వార్డ్ సభ "కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ సుమన్ రావు, కో ఆప్షన్ సభ్యులు కవిత ప్రసాద్, పవన్ గౌడ్, నర్సింహా గౌడ్,జెల్లపల్లి శ్రీనివాస్,శ్రీశైలం, అశోక్ గౌడ్, రామావత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు రెడ్ అలర్ట్ ప్రకటించిన నిఘా వర్గాలు



**రాజేంద్రనగర్,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా వర్గాలు రెడ్ అలర్ట్ ప్రకటించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సెక్యూరిటీ అధికారులు నిఘా పెంచారు. ఎయిర్ పోర్ట్ కు వచ్చే ప్రతి ప్రయాణికుని క్షుణ్ణంగా తనికి చేసిన తరువాతే లోనికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్ట్ కు వచ్చె సందర్శకులకు అనుమతిని అదికారులు నిరాకరించారు. అనుమానితులు, అనుమానిత వస్తువులు, అనుమానిత వాహనాలు కనిపిస్తే క్షుణ్ణంగా పరిశీలన చేపడుతున్నట్లు తెలిపారు. జనవరి 30 వరకు ఎయిర్ పోర్ట్ కు సందర్శకులు ఎవరు రావద్దని అదేశాలు జారీ చేశారు.

# సైబర్ నేరాలపై ఎస్పీ దూకుడు

- సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులకు దొరికిపోతున్న నేరస్తులు
- నేరాల కట్టడికి సీసీ కెమెరాలు, ఇండ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టం పై అవగాహన
- జిల్లా పోలీసు బాస్ పని తీరుపై ప్రశంసలు

**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లాలో సైబర్ నేరాలపై ఎస్పీ రావుల గిరిధర్ దూకుడు పెంచారు. జిల్లాకే పరిమితం కాకుండా అంతర్రాష్ట్ర నేరగాళ్లను సైతం శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రోజుల వ్యవధిలోనే పట్టేస్తూ పోలీసు శాఖ పట్టును రుజువు చేస్తోంది. సైబర్ నేరాలతో పాటుగా ఎక్కడ దొంగతనాలు జరిగినా, అంతర్రాష్ట్ర ముఠాలు ప్రజలపై అమానుషంగా దాడులకు తెగబడి నగదు, లక్షలాది రూపాయల విలువగల ఆభరణాలను కొల్లగొట్టిన ముఠాలను సైతం వారం రోజుల వ్యవధిలోనే పట్టుకొని సంచలనం సృష్టిస్తున్నారు. నేరాల నియంత్రణపై తనదైన ముద్ర వేసేందుకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాంకేతిక రంగంలోని అన్ని వసతులను, సౌకర్యాలను అందుకుంటూ పోలీసు శాఖపై నమ్మకం పెంచుతున్నారు. జిల్లాలో గత ఏడాది కాలంగా ఎన్నో దొంగతనాలు జరగడంతో ప్రజలు డబ్బుతో పాటు విలువైన ఆభరణాలను పోగొట్టుకొని షరా మామూలుగానే పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తున్నారు. నేరస్తులు దొంగతనాలు చేసేందుకు పట్ట పగలే తెగబడుతూ పోలీసులకు సవాలు విసురుతుండడంతో దొంగలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు, ఇండ్లు, వాణిజ్య వ్యాపార దుకాణాలకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి రావుల గిరిధర్ అవగాహన కల్పిస్తున్నారు.





ఇటీవల పెబ్బేరు జాతీయ రహదారిపై మధ్య రాత్రి కునుకు తీసుకునేందుకు వాహనాల్లో నిద్రిస్తున్న ప్రయాణికులపై విచక్షణ రహితంగా దాడులు చేసి డబ్బు, బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లడం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన జరిగిన క్షణాల్లోనే సమాచారం అందుకున్న ఎస్పీ రావుల గిరిధర్ అందుబాటులో ఉన్న పోలీసులను అప్రమత్తం చేసి వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి బాధితులకు ధైర్యం కల్పించారు. దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో రెండు మూడు రోజుల వ్యవధిలోనే అంతర్రాష్ట్ర ముఠా గుట్టు విప్పి పోలీసు శాఖ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా నేటితరం యువత అధికంగా మోటార్ బైకులపై తిరిగేందుకు తల్లిదండ్రులను ఒత్తిడి చేసి నూతన వాహనాలు కొనుగోలు చేస్తుండడంతో వాటిని కూడా దొంగిలించేందుకు మరో రకం దొంగలు పుట్టుకొస్తున్నారు. అలాంటి వారిపై కూడా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచి అపహరణకు గురైన మోటార్ సైకిళ్లను వెంటనే రికవరీ చేసి వాహనదారులకు భరోసా కల్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన యువతీ నేరాలకు పాల్పడుతూ తన భర్తతో పాటు మరికొందరిని ముఠాగా ఏర్పాటు చేసుకొని అమరచింతలో బ్యాంకు దోపిడీకి యత్నించిన ముఠాను సీసీ ఫుటేజ్ సహాయంతో పట్టుకొని ప్రజల ముందు ఉంచడంతో పోలీసు శాఖ పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఢిల్లీ, పాట్నా (బీహార్) కలకత్తా (పశ్చిమబెంగాల్) రాష్ట్రాలకు చెందిన ఓ ముఠా సభ్యులు ముద్ర, ధని యాప్ ల ద్వారా ప్రజలకు రుణ సదుపాయం పై ఆశలు కల్పించడంతో సుమారు 1000 మంది వరకు ప్రజలు ఆ ముఠా ఆఫర్లకు తలొగ్గి అందిన కాడికి సమర్పించడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుండి నాలుగు కోట్ల రూపాయలను దండుకున్నారు. ఈ విషయంపై వనపర్తి జిల్లాకు చెందిన పలువురు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సాంకేతిక సహకారంతో సదరు నేరగాళ్లను చాకచక్యంగా పట్టుకొని కేసులు నమోదు చేసి న్యాయస్థానాల ముందు ఉంచారు.

### మంచికి మంచే.!

జిల్లా పోలీస్ బాస్ రావుల గిరిధర్ తాను ఎస్పీ అనే అహంభావం లేకుండా హోంగార్డు స్థాయి నుండి పై స్థాయి వరకు అందరితో మమేకమవుతూ విధినిర్వహణ పరంగానే కాకుండా తోటి స్నేహితుడిగా, ఆప్తుడిగా, మిత్రుడిగా, కుటుంబ జీవన పోషణకు అనుసరించాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ మంచి ఎవరి ద్వారా జరిగినా వారిని వెన్ను తట్టి ప్రోత్సహించడం ఆయన అలవాటుగా మలుచుకున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుదారులతో దురుసుగా వ్యవహరించినా, ఎక్కడైనా పోలీసు శాఖలో తప్పు జరిగిందని తెలిసినా ఎంత ఉత్తమ అధికారి అయినా చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనకాడకపోవడంతో ఎస్పీ రావుల గిరిధర్ మంచికి మంచి.. చెడుకు చెడు అనే భావన పోలీసు శాఖలోనే కాకుండా ప్రజల్లోనూ వ్యక్తమవుతోంది.

# శాంతినగర్‌లో దద్దరిల్లిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళా ప్రదర్శన

**శాంతినగర్,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళా ప్రదర్శనను విజయవంతం చేద్దాం అని కొంకల భీమన్నఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు తెలిపారు. బుధవారం అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని శాంతినగర్ లో లక్ష డప్పులు వెయ్యి గొంతులు స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.డప్పు స్వామి కళాబృందం ఆటపాటలతో ఎస్సీ వర్గీకరణ అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ నేతృత్వంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జిల్లా మాదిగ కళామండలి అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ ఏబిసిడి వర్గీకరణ సాధించుటకై తన ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు కొంకల భీమన్న మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ సచివాలయం ముందు జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహాకళ ప్రదర్శనను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు సిద్ధం కావాలని అన్నారు. నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు పరచకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. లేకపోతే ఫిబ్రవరి 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా చావు డప్పు మోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హనుమంతు,ఐజ ఆంజనేయులు,గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న, మాదిగ అలంపూర్



నియోజకవర్గ జన జాగృతి పార్టీ ఇన్చార్జి రామ్మోహన్, వడ్డేపల్లి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పైపాడు ఏసేపు,రామాపురం బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## సహదేవ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లె రవికుమార్ గౌడ్



**నారాయణపురం,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామం టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి, నలపరాజు సహదేవ ఇటీవల మరణించిన సందర్భంగా, సర్వేల్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి చిత్ర పటానికి పుల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లు గీత కార్పొరేషన్ మాజీ చెర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ST కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చేర్మెన్ రామచంద్ర నాయక్ , ప్రముఖ వ్యాపార వేత్త కట్టెల బాలకృష్ణ ,సర్పంచుల సంగం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నలప రాజు స్వామి, నలపరాజు నర్సింహ, వీరామల్ల జంగయ్య గౌడ్ , యువజన నాయకులు శ్రీ రామోజీ హరి కుమా ర్ , నలపరాజు వెంకటయ్య , కట్టెల మల్లేష్ ,కట్టెల సత్తయ్య ,వీరమల్లా నవీన్ , చిలకరాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత దేవాలయం ఆవరణలో మంచినీటి సౌకర్యం కోసం బోరు వేయించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ 16 వ వార్డులో ఉన్నటువంటి సంతోషిమాత దేవాలయం ఆవరణలోమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వార్డు ప్రజల కోరిక మేరకు తన సొంత నిధులతో మంచినీటి సౌకర్యం కొరకై బోరు వేయించడం జరిగినది. అదే విధంగా వార్డులోని రాయల్ యూత్ అసోసియేషన్ మైనార్టీ భవన నిర్మాణం పూర్తి కావస్తున్న తరుణంలో భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, కానుగుల వెంకటయ్య,ఎండి ఏజాస్,ఎండి ఖలీల్,ఊదరి శామ్,ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం, మైలవరం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు తప్పని తిప్పలు

- దరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ సర్కార్
- ప్రజాపాలన కాదు ముమ్మాటికీ ప్రజావ్యతిరేక పాలన
- రేవంత్ సర్కార్ పై గ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహం
- బిజెపి నాయకులు మహేష్ గౌడ్



**నాంపల్లి,జనవరి 22(ప్రజాక్షేత్రం)**

నాంపల్లి మండలం గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు అర్హుల జాబితా సిద్ధం చేయడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే,మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు.అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమైనది.ఎన్నికల ముందు హామీలిస్తం అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.రాష్ట్రంలో పోలీసులు లేనిదే పాలన సాగేటట్టు లేదని మండిపడ్డారు.ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన పోలీసులు ఉండాల్సిందేనా?అని ప్రశ్నించారు చివరికీ గ్రామా సభలు కూడా పోలీసుల మధ్యే జరగాల అని ప్రశ్నించారు?

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ




**చండూర్,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 వ తేది నుండి 28 వ తేది వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు.ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని,విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య,సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య,సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో పేరు లేదని నిరాశ చెందవద్దు

- ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ ఫలాలు అందిస్తాం.
- ప్రజా పాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

అధికారులు రూపొందించిన జాబితాలో తమ పేర్లు లేవని ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 14 వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ తర్వాత సవాయిగూడెం, కిష్టగిరి గ్రామాల్లో పాల్గొని గ్రామస్తులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ హయాంలో ఏడాదిలో గ్రామానికి 10 ఇండ్ల చొప్పున ఇండ్లు మంజూరు చేసి ఉంటే నేడు ఇండ్ల కోసం ఇంతమంది అర్హులు ఉండేవారు కాదని అన్నారు. అలాగే రేషన్ కార్డులు కూడా మంజూరు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశలు పెంచుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి భారీ మెజారిటీతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోతుందని తెలిపారు. ఇచ్చిన హామీల్లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్, దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి కిరణ్ యాదవ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి గ్రామంలోని పెద్ద చెరువును పర్యవేక్షించిన ఇరిగేషన్ అధికారులు

**మునుగోడు,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

కొంపల్లి గ్రామంలో ఉన్న పెద్ద చెరువులోకి గత కొద్ది సంవత్సరాల నుండి పైన ఉన్నటువంటి గ్రామాల నుండి నీళ్ళు రాకపోవడంతో,కొంపల్లి ప్రజలు పడుతున్న ఇబ్బందిని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ఈ విషయంలో గౌ. శాసనసభ్యులు తక్షణమే స్పందించి ఇరిగేషన్ అధికారులను కొంపల్లి చెరువు క్షేత్రస్థాయి పర్యటనకు పంపడం జరిగింది.శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ వెదిరే విజేందర్ రెడ్డి ,ఇరిగేషన్ ఏఈఈ లు సంపత్ రెడ్డి,గోపి మరియు లష్కర్ అంజయ్య గార్ల సమక్షంలో పుట్టపాక నుండి కొంపల్లి వరకు ఫీడర్ కాలువను పూడిక తీయడం, కాలువ మీద కల్వర్టుల నిర్మాణం,చెరువు పూడిక తీయడం మరియు చెరువులో ఉన్న కంప చెట్లను తొలగించడం గురించి క్షేత్ర స్థాయిలో




పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు సూర శంకరయ్య, జీడిమండ్ల మల్లయ్య, సంకు శంకర్,బొల్లెపల్లి సాయిలు, నాంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డు ప్రజా పాలన కార్యక్రమంలో టి జి ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జనవరి 22(ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 18 వ వార్డు, ప్రజా పాలన కార్యక్రమం లో టీజీ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనిపల్లి సత్యనారాయణ సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్, సాబేర్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాధాన్యం కల్పించాలి

- బిసి-డి నుంచి ఎ లోకి మార్చాలి.
- ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్రలో వాకిటి శ్రీధర్.

**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ లకు అధిక ప్రాధాన్యం కల్పించి ఎక్కువ సీట్లు ఇవ్వాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర వనపర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయనతోపాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోలేమోని లక్ష్మయ్య, బోలెమోని రాములు, పుట్ట బాలరాజు, చంద్రమౌళి వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడారు. ముదిరాజ్ లను బీసీ డి గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు. బీసీ డీలో ఉండడంవల్ల ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనకబడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ



వెనకబాటు ధనాన్ని రూపుమాపేందుకు ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్రను చేపట్టినట్లు వారు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పండగ సాయన్న జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివ బ్రహ్మం సాయికిరణ్ మహేష్ బాబు దశరథం మురళి శ్రీనివాస్ రావేణు జానంపేట శ్రీను జె బి వెంకట్ రాజేష్ తెలుగు శివ కృష్ణయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో పాల్గొన్న కొండాపూర్ డిటిసి సదానందం




**శంకర్ పల్లి జనవరి 22(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి లో ప్రజలకు రోడ్డు ఆగాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్డుపైన వెహికల్ నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ కచ్చితంగా ధరించాలని బైకు పైన ఇద్దరి కన్నా ఎక్కువ మంది కూర్చొని వెళ్లకూడదని చెప్పారు. ఎలుమెంటు లేకుండా వెహికల్ నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు జరిగినప్పుడు మధ్యతరగతి కుటుంబంలో అనుకోని సంఘటన జరిగినట్లయితే అట్టి కుటుంబ సభ్యులు రోడ్డు పాలు అవుతున్నారు. ఆ విధముగా జరగకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్ళేటప్పుడు ఎలిమెంట్ ధరించి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి పోలీసులు ట్రాఫిక్ పోలీస్ వారు శంకర్ పల్లి స్కూల్ విద్యార్థులు మరియు టీచర్లు మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం



**వనపర్తి జనవరి 22(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా ఎంపికైన చింతల రవీందర్ యాదవ్ ను పలువురు ఘన సన్మానం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ వేదికను జైపూర్ లో నిర్వహించి దేశవ్యాప్తంగా రాష్ట్రాల కార్యవర్గాలను ఎంపిక చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులుగా ఎంపికైన చింతల రవీందర్ యాదవ్ ను బుధవారం మహేశ్వరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగపల్లి నారాయణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, దేవనమోని శ్రీనివాస్ యాదవ్, ధోటి బాలరాజు యాదవ్, కన్నెబోయిన అంజయ్య యాదవ్, ఎడమ అనిల్ యాదవ్ లు ఆయనకు పుష్పాహారం మెడలో వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో రాచాల సుడిగాలి పర్యటన

**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం అలంపూర్ లోని జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు రాచాలకు పుష్పాహారం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం బీసీ పొలిటికల్ జెఎసి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షునిగా ఎర్రవల్లి మండలం కొండపేట మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్ ను నియమించారు. ఉండవెల్లి మండల అధ్యక్షునిగా శేరిపల్లి గ్రామానికి చెందిన డబ్బి ఎల్లగౌడ్‌ను నియమించారు.మధ్యాహ్నం గద్వాల జిల్లా జమ్మిచేడులో వెలసిన జమ్ములమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాచాల బృందానికి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాములు స్వాగతం పలికి శాలువాతో సన్మానించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ పర్యటనలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరు పతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ రవి సాగర్, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తులజితేందర్‌గౌడ్, ఉండవెల్లి మండల అధ్యక్షుడు డబ్బి ఎల్లగౌడ్,మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు నాయకులు రాఘ వేందర్ గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్, వసంత చారి, రామన్ గౌడ్, పరుశురాం, రామాంజనేయులు, రామ తదితరులు పాల్గొన్నారు.





## బీరం సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి.



**వనపర్తి జనవరి 22(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బీరం సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయ దేవికి వినతి పత్రం అందజేశారు. బీరం సుబ్బారెడ్డి గతంలో అవినీతి శాఖ అధికారులకు పట్టుబడి రాజకీయ పలుకుబడితో తిరిగి జిల్లా అధికారిగా పోస్టింగ్ తెచ్చుకున్నారని మండిపడ్డారు. వసతి గృహాల్లో ఉండి చదువుకునే పేద విద్యార్థుల కడుపులు కొడుతూ వారి పేరిట మంజూరయ్యే కాస్మోటిక్ చార్జీలు ఇతర సదుపాయాలను కాజేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సైదులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు గణేష్, రాకేష్ బీచుపల్లి సిద్ధార్థ రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతో ప్రజలకు సంక్షేమం

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్,జనవరి 22 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ప్రజాపాలనతో ప్రజలకు సంక్షేమం చేరువయిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా గ్రామ సభలు దోహదపడతాయని,తెలంగాణ ఇండ స్ట్రీయల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గంగారం గ్రామంలో గ్రామ సభను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎవరైనా కొత్త రేషన్ కార్డు, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోకుండా ఉంటే ఇప్పుడు ఈ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిత,ఉప తాసిల్దార్ ప్రతీప్,ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు,మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ పిఏసిఏస్ చైర్మన్లు ఆకుల పవన్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి గ్రామ అధ్యక్షులు గోపాల్,మండల యువజన అధ్యక్షులు అశోక్ శ్రీధర్రెడ్డి, అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## హిందువులంతా దేవాలయ

## రక్షణ గురించి పాటుపడాలి

- విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య



**సిరివెళ్ల,జనవరి 22 (ప్రజాక్షేత్రం):**

నంద్యాల జిల్లా,సిరివెళ్ల మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో వీర భద్ర స్వామి గుడి స్థలం ఆక్రమణకు గురైతే విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్,సమరత సేవ ఫౌండేషన్,ఆర్ఎస్ఎస్, బజరంగదల్ కార్యకర్తలు పాల్గొని గుండం పాడు గ్రామ ప్రజలతో చర్చించి సమస్యను సామరస్యంగా పరిశీలించి పరిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా వై.వి రామయ్య మాట్లాడుతూ హిందూ దేవాలయాలను దేవాలయ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుధేనని, విజయవాడలో జరిగిన హైందవ శంకరావడం ఉత్తేజంతో హిందూ బంధువులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ సిరివెళ్ల ప్రకండ అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రకండసహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి,నంద్యాల జిల్లా బజరంగదళ్ సంయోజకు కమతం రాజశేఖర్ రెడ్డి, ఇందూరి వెంకటకృష్ణ రెడ్డి,పంజువుల నాగమణి, విశ్వహిందూ పరిషత్ మండల కన్వీనర్ పెద్దయ్యగారి రామకృష్ణారెడ్డి,సిరివెళ్ల ప్రకండ బజరంగదళ్ బావికాడి చంద్ర, ఉపాధ్యక్షులు పార్వతీశం, బిజెపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాము , సమరత సేవా ఫౌండేషన్ మండల సహా కన్వీనర్ మంగలి బాల వెంకటరమణ, దామోదర్,నిరంజన్ ఎర్రగుంట్ల నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంవీడీఎమ్ స్కూల్‌లో సోలార్ ప్యానెల్‌ను

## ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖదక్షిణం,జనవరి 22(ప్రజాక్షేత్రం):**

39 వ వార్డు పరిధిలో గల లక్ష్మీ టాకీస్ వద్ద వున్న ఎంవిడియం హైస్కూల్ స్కూల్లో వేదాంత విజీసీబీ పోర్ట్ సహకారంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు 4 లక్షల తో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి , తక్కువ సమయంలో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడం పట్ల స్కూల్ యాజమాన్యం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు . కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వేదాంత కంపెనీ వారు సామాజిక విధి నిర్వహణలో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ విషయమే ఈ సందర్భంగా తెలిపారు దక్షిణ నియోజకవర్గంలో ఎం వి డి ఎం స్కూల్ తో పాటు, ఉమెన్స్ కళాశాల మరియు మిగిలిన పాఠశాలలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టాలని సీఈఓ సతీష్ ని కోరారు.

ఈ సందర్భంగా వేదాంత సీఈవో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిరంతరం తమ వద్దకు సౌత్ నియోజకవర్గ అభివృద్ధిలో పాల్గొనాలని, పలు స్కూలుతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు చేపట్టాలని పదేపదే సార్లు మా దృష్టి తీసుకు వస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గంలో సామాజిక విధిగా చేపడుదామని వేదంతా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్, జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి,గౌరువ పెద్దలు వేణు, కూటమి వార్డ్ అధ్యక్షులు చిన్న ,దానేశ్ ,రాజు లడ్డు బాయ్,హీరా, కోటమ్మా, శ్రీనివాస్, గోవిందమ్మ, ప్రణీత్, పలువురు నేతలు, ఉపాధ్యాయలు, పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో జోరుగా ఎర్రమట్టి అక్రమ దందా

- ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు... రాబందుల్లా వాలిపోతారు.
- తాళపల్లి రెవెన్యూలోని సర్వే నెంబర్ 314, ప్రభుత్వ లావునిపట్టా భూముల్లో జోరుగా ఎర్రమట్టి అక్రమ మైనింగ్.
- అక్రమ దందాలో దోచుకో, పంచుకో, తినుకో అనే విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్న అధికారులు.
- ఒక్కో టిప్పర్ 6 వేల నుండి 8 వేల వరకు విక్రయం.
- ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్న ఇసుక బకాసురులు.

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 22(ప్రజాక్షేత్రం ):**

అమ్ముడుపోతున్న అధికారులు, రెచ్చిపోతున్న అక్రమార్కులు. ఇటు రెవెన్యూ శాఖ, అటు పోలీస్ శాఖ డేగ కళ్ళతో ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే రెవెన్యూ అధికారుల పరిధిలో ఉండాల్సిన లావుని పట్టా భూముల్లో ఎర్ర మట్టి తవ్వకాలు యతేచ్ఛగా కొనసాగుతున్న, ఈ రెండు శాఖలు రాబందులై బక్షిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొర్రో అని మొత్తుకున్న, నేరుగా ఫిర్యాదు చేసిన కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసీ వాగులో తరతరాల సిరిసంపద అయినా ఇసుకను ట్రాక్టర్లు, టిప్పర్ల సహాయంతో ప్రాంతాలు దాటిస్తున్నారు. రెడ్ హ్యాండెడ్ గా దొరికిన టిప్పర్లను తూతూమంత్రంగా చిన్న చిన్న కేసులు పెట్టి రాత్రికి రాత్రి పట్టుకున్న టిప్పర్లను, ట్రాక్టర్లను వదిలేస్తున్నరన్నా ప్రచారం వినిపిస్తుంది. అంతా అధికారుల కనుసన్నలోనే నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ దందాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతు లక్షల్లో ఆదాయం గడిస్తున్నారు. షాబాద్ మండలంలో మట్టి సిండికేట్ మాఫియా అరాచకాలకు.. అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. కేజీఎఫ్ సిరీస్ సినిమాల్లో విలన్ పాత్రధారి గరుడ అకృత్యాలు చూస్తే ఎవరికైనా ఒళ్లు గగుర్పాటు తప్పుదు. షాబాద్ మండలంలో మాట్టిమాఫియా అంతకుమించిన అరాచకాలకు పాల్పడుతోంది. మండలంలో కేజీఎఫ్ చిత్రంలోలాగా తాళపల్లిలో గరుడ పాత్ర పరిస్థితులు తలపిస్తున్నాయి. ఎక్కడైనా ప్రభుత్వ లావుని పట్టా భూములు కన్పిస్తే చాలు.. రాబందుల్లా వాలిపోతున్నారు కొందరు మట్టిమాయగాలు. ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లావునిపట్టా భూముల్లో ఎర్రమట్టిని యథేచ్ఛగా తవ్వేస్తూ.. టిప్పర్లల్లో తరలించుకుపోతున్నారు. ఈ మట్టిని కొల్లగొట్టి రహదారుల నిర్మాణానికి, స్థిరాస్తి వెంచర్లలోని స్థలాల చదునుకు, ఇటుక బట్టీలకు అమ్మేస్తూ భారీగా ధనార్జన చేస్తున్నారు. కొందరైతే నిత్యం లక్షల రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారు. స్థానికంగా ఎర్రమట్టి అక్రమ తవ్వకాల గురించి అంత ఘంటాపథంగా ప్రజలు అయ్యో మొర్రో అంటూ ప్రజలు కోడై కోస్తున్న, స్థానిక రెవెన్యూ, ఎస్ఓటి, పోలీస్ అధికారులు మాత్రం, అసలు మట్టి, ఇసుక మాఫియా ఊసే వినపడలేదు అన్నట్టు వ్యవహారిస్తున్నారు. తాళ్లపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 314, పోతుగల్,





ప్రాంతాలలోని ఎర్రటి నేలల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగు సాగుతున్నాయి. అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన అధికారులు ముడుపులు తీసుకుని సైలెంట్గా ఉంటున్నారనె ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలపరిధిలో మట్టి మేతగాళ్లదే రాజ్యంగా మారిపోయిందని, ఈ ప్రాంతాల్లో కొద్ది రోజులుగా అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్నా.. అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్‌స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాల ముందు నుంచే మట్టితో టిప్పర్లు తిరుగుతున్నా.. అధికారులు ఏమీ తెలియదన్నట్లుగా పట్టించుకోవడం లేదనె విమర్శలు గుప్పు మంటున్నాయి. నిఘా వ్యవస్థలు అన్నీ తెలిసినా ఏమీ ఎరగనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ మట్టి తవ్వకాలపై, మట్టిమాఫియా ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన కొందరు అధికారులు.. అడ్డుకోకుండా వదిలేస్తున్నారని, బడా నాయకుల నుంచి స్థానిక అధికారుల వరకు కొందరు ఇసుక అక్రమ దందాలో దోచుకో, పంచుకో, తినుకో అనే విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నారని అధికార యంత్రాంగం వ్యవహారిస్తున్న తీరుపై గ్రామాల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. పెద్ద ఎత్తున మట్టి దోపిడీ జరుగుతుంటే, గనులు, రెవెన్యూ శాఖలో ఎవరూ తీవ్రంగా పరిగణించి, సమీక్షించిన దాఖలా లేదు. అక్రమ తవ్వకాలపై మీడియా కథనాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న మట్టి మాయగాళ్ల ముడుపులకు అలవాటు పడిన కొందరు అధికారులు కొట్టిపారేస్తున్నారు. ఆరు టైర్లున్న టిప్పర్‌లో 12 ఘనపు మీటర్ల మట్టి పడుతుంది. ఒక్కో టిప్పర్ మట్టిని రవాణా ఛార్జీలతో కలిపి వినియోగదారులకు దూరాన్ని, నాణ్యతను బట్టి 6 వేల నుండి 8 వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. పట్టాభూమిలో తవ్వాలంటే తాత్కాలిక అనుమతి కోరుతూ గనులశాఖ ఉపసంచాలకునికి దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై తహసీల్దారు కార్యాలయంలో నిరభ్యంతర పత్రమిస్తే.. అది మళ్లీ గనులశాఖ డీడీకి వస్తుంది. ఆ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, మట్టి తవ్వేందుకు భూమి అనుకూలమని భావిస్తే 90 రోజుల కాలానికి తాత్కాలిక పర్మిట్లు జారీ చేస్తారు. ఒక్కో ఘనపు మీటర్ మట్టికి 45 రూపాయల సీనరేజ్, 45 రూపాయల కన్సిడరేషన్ ఫీజు, సీనరేజ్‌పై 30 శాతం జిల్లా ఖనిజ నిధికి, ఖనిజాన్వేషణ ట్రస్టుకు 2 శాతం, ఆదాయ పన్ను 2 శాతం కలిపి ప్రభుత్వానికి 104 రూపాయల చొప్పున చెల్లించాలి. పట్టా భూమిలో 6మీటర్ల లోతు వరకే తవ్వాలి. ఆ మట్టిని పొలాల చదునుకు మాత్రమే వాడాలి. ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ లేదా పట్టాభూమిలో మట్టి తవ్వాలన్నా అనుమతి 90 రోజులకే ఉంటుంది. మట్టి వ్యాపారానికైతే ఐదేళ్ల కాలానికి ఈ-వేలంలో పాల్గొని లీజుకు తీసుకోవాలి. ఏ అనుమతులు లేకుండా కానీ చాలాచోట్ల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతూ దోపిడీకి పాల్పడుతున్నారు.

**ఈసి ని తోడేస్తున్న ఇసుక మాఫియా**

ఇసుక వనరులపై పడ్డ మాఫియా.. నాగర గూడా ఈసి వాగులోని తరాతరాల ఇసుక సంపదను దోచు కుంటున్నారు . ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారు ఇసుక బకాసురులు. ఈసీ వాగే ఆధారం.. అడుగంటుతున్న భూగర్భ జలాలు. నాగర్ గూడా ఈసీ వాగు చుట్టుముట్టు ఉన్న గ్రామాలకు తాగునీరు, సాగునీరు ఈ వాగే ఆధారం. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటిపోయి, చుట్టముట్టు గ్రామాల పంట పొలాలకు తీవ్ర నీటి నష్టం వాటిల్లె ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో సుమారు 10నుంచి 20 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. కలెక్టర్ సకాలంలో స్పందించి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అక్రమ ఇసుక మాఫియా వెనుక ఎవరి హస్తం ఉందనేది క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈసి లో ఇసుక అక్రమ తవ్వకాలపై దృష్టి పెట్టాలని పరిశీలకులు సూచిస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు ఇలాగే కొనసాగితే వర్షాకాలంలో ఈసి వాగులో వరదలు వచ్చినప్పుడు, పక్కనున్న పంట పొలాలు కోతకు గురవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత, కొన్నిచోట్ల ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారనె ఆరోపణలు కూడా ఉన్నాయి. షాబాద్ మండలం ఇండస్ట్రియల్ ఏరియా కావటంతో, హైతాబాద్, నాగర్ గూడ, చందన వెల్లి, షాబాద్ గ్రామాలలో భవన నిర్మాణాలకు, వెంచర్లలో రోడ్లకు, పెద్ద మొత్తంలో తీసుకొని విక్రయిస్తూ..లక్షల రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారు ఇసుక దోపిడి దారులు. ఇసుకను భవన నిర్మాణానికి, స్థిరాస్తి వెంచర్లలోని భవన నిర్మాణాలకు, ఇటుక బట్టీలకు అమ్మేస్తూ భారీగా ధనార్జన చేస్తున్నారు. స్థానిక రాజకీయ నేతల అనుయాయులకు ప్రాంతాల వారీగా పంచిపెట్టారనె ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం చేష్టలుడిగి చూడకుండా.. ఎర్రమట్టి, ఇసుక దందాకు అడ్డుకట్ట వేసి, ప్రకృతి సంపదను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మట్టి మింగినవారికి శిక్షలు పడాల్సిందే' అని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పట్టభద్రుల, నిరుద్యోగులు అభ్యున్నతే ధ్యేయంగా నిస్వార్థంగా పని చేస్తా...

- మొదటి ప్రాధాన్యత(1) ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...
- దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించిన...
- భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఏస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

**సిద్దిపేట జిల్లా జనవరి 22, (ప్రజాక్షేత్రం):**

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న పీ.వీ నరసింహారావు దివ్య ఆశీస్సులతో....నిరుద్యోగ సమస్యలపై శాసన మండలి లో తనవంతుగా పోరాటం చేస్తానని, ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. ఈ రోజు దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగులు మేధావులు మీ మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో గెలిచినా ఏ అభ్యర్థి నిరుద్యోగులకు న్యాయం చేయలేదని తెలంగాణ రాష్టంలోని నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు నైపుణ్యఅభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రయివేట్ కళాశాల ఫీజు రియాంబర్స్ మెంట్, విద్యార్థుల స్కాలర్షిప్, భకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



ఇట్టి విషయం ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభించిందని ఖచ్చితంగా గెలుస్తానని ధీమాను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ పట్టభద్రులు వరికోలు శ్రీనివాస్, కుమార్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన మొయినాబాద్ బిఆర్ఎస్ నాయకులు మరియు యేన్కేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి





**మొయినాబాద్,జనవరి 22: (ప్రజాక్షేత్రం):**

పత్రికా రంగంలో ప్రజాక్షేత్రం ఒక సంచలనం అని మొయినాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి రాము పెంద్యాల శ్రీనివాస్ అన్నారు.ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎలక్ట్రానిక్ మీడియా వేగంతో,ప్రింట్ మీడియా విశ్వసనీయతతో ఎప్పటి వార్తలు అప్పుడే అందించడం ప్రజాక్షేత్రం ప్రత్యేకత అన్నారు.వార్తలను అత్యంత వేగంగా అందిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రజాక్షేత్రం డిజిటల్ మీడియాలో సరికొత్త గా నిలిచిందని ప్రశంసించారు. పాఠకులకు తాజా వార్తలు అందించాలనే లక్ష్యంతో ప్రజాక్షేత్రం పరిచయం డిజిటల్ ఎడిషన్స్ మీడియా రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాయని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక సమస్యలను కథనాల రూపంలో ప్రచురిస్తూ. అధికారులు నాయకుల దృష్టికి తీసుకు వస్తున్న ప్రజాక్షేత్రం యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ క్రమంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించాలని తెలిపారు.ప్రజలకు యాజమాన్యానికి నూతన సంవత్సరం మరియు ముందుగా గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తేలియజేశారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ప్రజా క్షేత్రం ప్రతినిధి అమ్డాపుర్ సునిల్,కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పెంద్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు, కుమ్మరి శ్రీనివాస్ మాజీ బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు, ఇదులకంటి రవి తెలంగాణ ఉద్యమకరుడు,చిట్టిమిల్ల ప్రవీణ్ రెడ్డి,బత్తుల రాజేష్ గౌడ్, కుమ్మరి సాయి కిరణ్ , మధిర వెంకట్ రెడ్డి గ్రామ కార్యదర్శి,కావాలి రంజిత్ పాల్గొన్నారు.

### గాంధీభవన్‌లో ఒకరినొకరు కొట్టుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు..



**హైదరాబాద్ జనవరి 22(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు ఒకరినొకరు పరుషపదజాలంతో తిట్టుకుంటూ కొట్టుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కొంతమంది కలిసి ఓవ్యక్తిని తిడుతూ కొడుతున్న వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది.ఈరోజు గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభమైన కాసేపటికి రసాభాసగా మారింది. యూత్ కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలుగా విడిపోయారు. ఆ తర్వాత రెండు పక్షాలు బాహాబాహీకి దిగారు. పార్టీలో పదవుల కోసం ఇరువర్గాల నేతలు కొట్టుకున్నారు.ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఎప్పటి నుంచో పార్టీ కోసం పని చేస్తున్న వారికి విలువ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వర్గాల వారు పరస్పరం వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. ఆ తర్వాత వాగ్వాదం కాస్త ఘర్షణకు దారి తీసింది. కొట్టుకున్న ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.

### ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల

- మే 3 నుంచి 9వ తేదీ వరకు పరీక్షలు




**అమరావతి, ప్రజాక్షేత్రం:**

ఏపీలో గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీల ను ఆంధ్రప్రదేశ్ పబ్లి క్ సర్వీస్ కమిషన్ ప్రకటిం చింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించ నుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేసింది. 2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?-1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయ వాడ, తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ . నర సింహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి

- 70 ఎకరాల్లో అడవి సృష్టించి.. జీవరాశులకు ఆవాసం..
- గవర్నర్ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన దుశ్చర్ల సత్యనారాయణ

**సూర్యపేట,ప్రజాక్షేత్రం:**

సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురానికి చెందిన దుశ్చర్ల సత్యనారాయణకు ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి. బ్యాంక్‌లో వివిధ హోదాల్లో పనిచేసిన దుశ్చర్ల సత్యనారాయణ.. ప్రకృతిపై ఉన్న ప్రేమతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యపై జల సాధన పేరుతో ఉద్యమించిన దుశ్చర్ల సత్యనారాయణ.. వారసత్వంగా తనకు వచ్చిన 70 ఎకరాల భూమిని ఆరు దశాబ్దాలు శ్రమించి అడవిని సృష్టించాడు. మూగ జీవాలకు ఆవాసంగా.. జీవరాశులకు ఆహారం, నీళ్లు అందించేలా అడవిగా మార్చాడు. ఐదెకరాల్లో పక్షులు, జంతువులకు ఉపయోగపడే పంటలను సాగుచేశారు. భూగర్భ జలాల పెంపు, జంతువులు, పక్షుల తాగునీటికి 7 ప్రాంతాల్లో కుంటలు తవ్వించారు. కొన్ని చోట్ల బోర్లు వేయించారు. అడవిల్లో మాదిరిగా ఉండే పలు రకాల పక్షులు, జంతువులకు ఆవాసంగా ఈ అడవిని మార్చి జీవ వైవిధ్యానికి జీవం పోస్తూ పర్యావరణ వేత్తగా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రకృతిని కాపాడుతూ 70 ఎకరాల్లో అడవిని సృష్టించిన పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణకు అనేక అవార్డులు వరించాయి. ఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో నాలుగో నది ఉత్సవంలో పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణపై "ఇండియాస్ గ్రీన్‌హార్ట్ దుశర్ల సత్యనారాయణ" అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు. తాజాగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురిని రాజ్‌భవన్



వర్గాలు ఎంపిక చేశాయి. వారిలో సత్యనారాయణ ఒకరు. ఈ నెల 26న రాజ్‌భవన్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవనంలో దుశర్ల సత్యనారాయణకు తెలంగాణ గవర్నర్-2024 అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌తో పాటు రూ.2లక్షల నగదును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అందజేస్తారు. ఈ సందర్భంగా దుశ్చర్ల సత్య నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపికతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# రేషన్‌కార్డుదారులకు మరో శుభవార్త

- త్వరలో రేషన్‌షాపుల్లోనే కోడిగుడ్ల పంపిణీ

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

తెలంగాణలోని రేషన్ కార్డు దారులకు మరో కొత్త శుభవార్త వినిపించనుంది. కోడిగుడ్డులోని పోషక విలువలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల్లో గుడ్లు కూడా పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్ఈసీపీసీ) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. సాధారణంగా రేషన్ షాపుల్లో పప్పులు, బియ్యం, నూనెలు వంటి నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు. అయితే గుడ్డులోని పోషకాల దృష్ట్యా రేషన్ ద్వారా వీటిని కూడా సప్లై చేయాలని ఎన్ఈసీపీసీ చెబుతోంది. ఈ క్రమంలో గుడ్డు ప్రాధాన్యతను, అందులోని పోషక విలువలను వివరిస్తూ కౌన్సిల్ రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను మంగళవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బాలస్వామి, పౌల్ట్రీ ఇండియా వ్యవస్థాపకుడు పొట్లూరి చక్రధర్‌రావు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి 6 గుడ్లు, అంగన్‌వాడీల్లో గర్భిణులకు రోజుకు 2 గుడ్లు, పనికి ఆహార పథకంలో పనిచేస్తున్న వారికి నెలకు 30 గుడ్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఎన్ని గుడ్లు తిన్నా ఆరోగ్య సమస్యలు రావని, గుడ్డు సంపూర్ణ పౌష్టికాహారమని, కొలెస్ట్రాల్?పెరుగుతుందన్న అపోహను వీడాలన్నారు.?రేషన్ కార్డు ద్వారా ప్రజలకు కూడా నెలకు కనీసం 30 గుడ్లు అందిస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని చెప్పుకొచ్చారు. తగిన పోషకాలు వారికి అందుతాయని వివరించారు. ఈక్విప్ మ్యాన్యుఫాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయసింగ్, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ జోనల్ ఛైర్మన్ ఎశేఖర్‌రెడ్డితోపాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఎన్ఈసీపీసీ తాజా ప్రతిపాదనపై



రేవంత్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లు, అంగన్‌వాడీల్లో విద్యార్థులకు, గర్భిణులకు ప్రభుత్వం ఉచితంగా గుడ్లు అందిస్తుంది. ఒక వేళ సర్కార్ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తే రేషన్ కార్డు దారులకు కూడా ఉచితంగా ఇస్తారా? లేదా సబ్సిడీతో పంపిణీ చేస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

# కర్ణాటక రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

- బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు
- బాధితులను కూటమి తరుఫున ఆదుకుంటామని హామీ

**అమరావతి,ప్రజాక్షేత్రం:**

కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన నలుగురు వేదశాల విద్యార్థులు, ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో దావోస్‌లో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన వార్త తీవ్ర ఆవేదనను కలిగించింది. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో వారి వాహనం ప్రమాదానికి గురైంది. బాధితులకు అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. వేద విద్యార్థుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా కూటమి ప్రభుత్వం తరపున ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ మృతి చెందడంతో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కర్ణాటకలోని హంపి పర్యటనకు వెళ్తున్న వారి వాహనం సింధనూరు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై వేద పాఠశాల విద్యార్థులు




మరణించడం బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానభూతి తెలిపారు.

# నష్టాల నుంచి తేరుకున్న స్టాక్ మార్కెట్

- చివర్లో స్వల్ప లాభాలతో ముగింపు

**ముంబై,ప్రజాక్షేత్రం:**

మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధ వారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగిస్తుండడం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దేశీయ సూచీల కారణంగా బుధవారం కూడా సూచీలు స్తబ్ధుగా కదలాడాయి. అయితే చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. మంగళవారం ముగింపు (75, 838)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడింది. మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు భారీ నష్టాలను చవి చూసినప్పటికీ సెన్సెక్స్, నిఫ్టీ మాత్రం నిలదొక్కుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో సెన్సెక్స్ భారీగా లాభపడింది. చివరికి 566 పాయింట్లు లాభపడి 76, 404 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ 130 పాయింట్ల లాభంతో 23, 155 వద్ద



రోజును ముగించింది. సెన్సెక్స్‌లో ఎమ్‌సీఎక్స్ ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఇండియా మార్ట్, మాక్రోటెక్ డెవలపర్స్, పాలీక్యాబ్, ఐసీఐసీఐ ప్రుడెన్సియల్స్ నష్టాలను చవిచూశాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 721 పాయింట్ల భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. బ్యాంక్ నిఫ్టీ 153 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.32గా ఉంది.